

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 22 | మార్చి | 2026 ◆ పేజీలు : 4

# పేదవాని సొంతింటి కలలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** పేదవానీకి సొంతిల్లు ఒక కల లాంటిది అలాంటి కలను నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల పక్షపాతి

మిగతా 2 లో...



# అడవుల రక్షణే... జీవకోటికి రక్షణ

ప్రపంచ అడవుల దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ పిలుపు

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 21, ప్రజాజ్యోతి** ప్రపంచ అడవుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో అటవీ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.అడవుల ప్రాముఖ్యతను, వన్యప్రాణుల రక్షణను, పర్యావరణ సమతుల్యతను కాపాడవలసిన బాధ్యతను నొక్కి చెప్పారు.

**అడవుల పరిరక్షణ – మనందరి సామాజిక బాధ్యత**

ప్రస్తుత కాలంలో పెరుగుతున్న కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ (భూ తాపం) వంటి

మిగతా 2 లో...

# ఖమ్మం రోటరీ నగర్ ఓలా ఎలక్ట్రిక్ షోరూంలో భారీ అగ్నిప్రమాదం

- సుమారు రూ. 10 లక్షల ఆస్తి నష్టం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ పరిధిలో గల ఓలా ఎలక్ట్రిక్ బైక్ షోరూంలో శనివారం ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షోరూం లోపలి నుండి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో షోరూంలో ఉన్న పలు ఎలక్ట్రిక్ వాహనాలు, విడిభాగాలు మరియు ఫర్నిచర్ పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో షోరూం సిబ్బంది అప్రమత్తమై బయటకు పరుగులు తీయడంతో ప్రాణనష్టం తప్పింది. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రాథమిక అంచనా ప్రకారం, ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ. 10 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు షోరూం యాజమాన్యం వెల్లడించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండవచ్చని యాజమాన్యం అనుమానం వ్యక్తం చేస్తోంది. అయితే, షోరూంలో

మిగతా 2 లో...

# ఆక్రమణ స్థలం స్వాధీనం

- హద్దులు తొలిగించిన రెవిన్యూ సిబ్బంది.



**నేలకొండపల్లి, మార్చి 21 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ స్థలం ను ఆక్రమించుకుని కంచె ఏర్పాటు చేయటంతో అధికార యంత్రాంగం కంచెను తొలిగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలం ను స్థానికుడు అక్రమించుకుని కంచె ఏర్పాటు చేశారు. ఈ విషయంలో గ్రామంలో వివాదం చోటు చేసుకుంది. పంచాయతీ కార్యదర్శి ఘటన స్థలం వద్దకు వెళ్లి కంచె ఏర్పాటు చేయవద్దని సూచించారు. కానీ వారు ఖాతరు చేయకపోవటంతో ఈ మేరకు స్థానిక సర్పంచ్ బోయిన వేణు. పంచాయతీ కార్యదర్శి హనుమంతు లు స్థానిక తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. కాగా ఇటీవల

మిగతా 2 లో...

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు

## పోలీస్ కమిషనర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు

మిగతా 2 లో...

# అడవుల రక్షణే... జీవకోటికి రక్షణ

(మొదటి పేజీ తరువాయి...)
సమస్యల నుండి మానవాళిని కాపాడగలిగేది కేవలం అడవులు మాత్రమే.

**అడవులు భూమికి ఊపిరితిత్తుల వంటివి.**

ఒకప్పుడు భూమిపై అత్యధిక భాగం అడవులతో నిండి ఉండేది, కానీ నేడు మానవ స్వార్థం వల్ల అడవులు అంతరించిపోతున్నాయి.అడవులను కాపాడటం అంటే మనల్ని మనం కాపాడుకోవడమే అని అధికారులు స్పష్టం చేశారు.

**వన్యప్రాణుల సురక్షిత ఆవాసాలు**

అడవులు కేవలం చెట్ల సమూహం కాదు, అవి లక్షలాది వన్యప్రాణులకు, పక్షులకు మరియు కీటకాలకు సహజసిద్ధమైన నిలయాలు.అడవుల నరికివేత వల్ల వన్యప్రాణులు తమ ఆవాసాలను కోల్పోయి, ఆహారం మరియు నీటి కోసం జనావాసాల్లోకి వస్తున్నాయి.దీనివల్ల మానవ–మృగ సంఘర్షణలు పెరుగుతున్నాయి.వన్యప్రాణులు సురక్షితంగా ఉండాలంటే అడవులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి. వాటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తాపత్రయపడాలి.



**ఒక చెట్టు నరికితే మినిమం 50 చెట్లు నాటాలి**

సదస్సులో అధికారులు మాట్లాడుతూ ఒక ముఖ్యమైన నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.అభివృద్ధి పేరుతో లేదా అత్యవసర పరిస్థితుల్లో ఒక చెట్టును నరకాల్సి వస్తే, దానికి బదులుగా మినిమం 50 మొక్కలు నాటాలి అనే దృఢ సంకల్పం ప్రతి పౌరుడిలో ఉండాలి.కేవలం మొక్కలు నాటడమే కాదు,అవి వృక్షాలుగా మారే వరకు వాటి బాధ్యతను తీసుకోవాలి.అడవుల్లో చెట్లు నరకడం అనేది నేరమని,దీనివల్ల భవిష్యత్ తరాలకు మనం ప్రాణవాయువును అందించలేమని హెచ్చరించారు.

**పర్యావరణ సమతుల్యత – అడవుల పాత్ర**

అడవుల నరికివేత వల్ల వర్షపాతం తగ్గిపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం, అకాల వర్షాలు రావడం వంటి పర్యావరణ మార్పులు సంభవిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ లేకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. అడవులను నరకడం ఆపివేసి, సామాజిక అడవుల పెంపకాన్ని ప్రోత్సహించాలని కోరారు.

**ప్రతిజ్ఞ**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ,పర్యావరణ ప్రేమికులు "అడవులను రక్షిస్తాం – పర్యావరణాన్ని కాపాడుతాం" అని ప్రతిజ్ఞ చేశారు. అడవుల రక్షణలో ప్రతి గ్రామం, ప్రతి విద్యార్థి మరియు ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని కోరారు.అడవుల నరికివేతకు వ్యతిరేకంగా కఠిన చట్టాలు అమలు చేస్తామని, ఎవరైనా అటవీ సంపదకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అడవులే మన సంపద – వాటిని కాపాడుకోవడం మన ధర్మం. వన్యప్రాణుల మనుగడ మన చేతుల్లోనే ఉంది. పచ్చని ప్రకృతి – ఆరోగ్యకరమైన సమాజం.వృక్షో రక్షతి రక్షితః' – మీరు చెట్టును కాపాడితే, ఆ చెట్టు మిమ్మల్ని కాపాడుతుందని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అడవులకు మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజేయడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టామని,అడవులకు మానవులకు సంబంధం ఉన్నంతవరకు పర్యావరణ పరిరక్షణ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.

## ఆక్రమణ స్థలం స్వాధీనం



(మొదటి పేజీ తరువాయి...)
పలు మార్లు సర్వే నిర్వహించారు. శనివారం నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు లు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. పంచనామా నిర్వహించిన అనంతరం ఆక్రమణ నిర్ధారణ కు వచ్చారు. ఈ మేరకు పంచాయతీ – రెవిన్యూ సిబ్బంది తో ఆక్రమణదారులు వేసిన కంచె ను తొలిగించారు. ప్రభుత్వ స్థలం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడారు... ప్రభుత్వ స్థలాల ఆక్రమణ ను సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


## పేదవాని సొంతింటి కలలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి...)
అని గ్రామాభివృద్ధి జరిగితే దేశాభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల పక్షాన పోరాడుతుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు మండల పరిధిలోని ఇనగాలి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియుఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ఆయన శనివారం విచ్చేశారు లబ్ధిదారులు దోమందుల నాగరాజు ఇందిరమ్మ ప్రత్యేకంగా అభినందించారు. నూతన గృహప్రవేశం కార్యక్రమం లో సర్పంచ్ గొల్ల మండల అనసూయమ్మ ఉప సర్పంచ్ యరమల రవీందర్ రెడ్డి భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర్ రెడ్డి ఏఎంసి మాజీ చైర్మన్ చావ రామకృష్ణ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు తల్లపురెడ్డి రత్నాల్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లమందల బిక్షాలు కర్నాటి శ్రీనివాసరెడ్డి వార్డ్ మెంబర్లు నందిగం మోహన్ రావు పొట్ట పింజర సుమతి రజియా బేగం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం రోటరీ నగర్ ఓలా ఎలక్ట్రిక్ షోరూంలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి...)




ఉన్న బ్యాటరీల వల్ల మంటలు వేగంగా వ్యాపించాయా లేదా అన్న కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు. అగ్నిమాపక శాఖాధికారులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి, మంటలు అంటుకోవడానికి గల ఖచ్చితమైన కారణాలను విశ్లేషిస్తున్నారు. నగరంలో పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహనాల షోరూంలలో భద్రతా ప్రమాణాలపై ఈ ఘటన మరోసారి చర్చకు దారితీసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

## గంధం లక్ష్మి భౌతికయానికి సిపియం పార్టీ నాయకుల నివాళులు



**చింతకాని మార్చి 21ప్రజా జ్యోతి** నాగులవంచ రైల్వే కాలనీ గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు గంధం లక్ష్మీ గారు మృతి చెందినరు. వారి భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి నారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ సభ్యులు మరియు సీనియర్ నాయకులు ఎక్స్ ఎంపీటీసీ మురుకుంట్ల సుబ్బారావు వెంకట నరసయ్య ఆలస్యం రవి వత్సవాయి జానకిరామ్ రైల్వే కాలనీ సర్పంచ్ లేతకుల నాగేంద్ర ఉపసర్పంచి బండి నరేష్ కొంగల్ రవి, ఇమ్మడి నరసింహారావు, గంధం వెంకటేశ్వర్లు, మాతంగి రాము, లేతకుల వెంకయ్య, లేత ఆకుల వెంకట్రావు కోట నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుల ఆదెమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం వైరా మార్చి 21 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి కి చెందిన వేల్పుల ఆదమ్మ మృతదేహానికి శనివారం నివాళులర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, 8వ వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారు మాట్లాడుతూ అన్ని విధాల కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో నందిగామ మనోహర్ గద్వాల రవి గుత్తికొండ వీరబాబు, ఏలయ్య, సంసోన్, కోట నాగేశ్వరరావు ఉన్నారు

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి...)



లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామ న్నారు. అ దేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు. దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

## ఫోన్ ద్వారా రంజాన్ శుభాకాంక్షలు చెప్పిన - ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం వైరా మార్చి 21 ప్రజా జ్యోతి** వైరా ముస్లిం సోదరులకు శనివారం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ దర్గా వద్ద నిర్వహిస్తున్న ప్రార్థనల సమయంలో వైరా ఎమ్మెల్యే మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ఫోన్ద్వారా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం జరుపుకుంటారని అల్లా ముస్లింలతో పాటు నియోజకవర్గ ప్రజలపై ఆశీస్సులు ఉంచాలని అన్నారు. వారు కోరుకున్న కోరికలు నెరవేరాలని ముస్లిం కుటుంబ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మసీద్ కమిటీ చైర్మన్ రసూల్ మాట్లాడుతూ, ముస్లిం ప్రార్థనల కొరకు ఎమ్మెల్యే ఎకరం ప్రభుత్వ స్థలం కేటాయించడం సంతోషమని ముస్లింలు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. అనంతరం వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కి కృతజ్ఞతలు తెలిపారు

# మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**చింతకాని మార్చి 21ప్రజా జ్యోతి** గాంధీనగర్ గ్రామంలో దేరంగుల ఉమారాణి ఎల్లయ్య దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం. మరియు 8 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఎంపీ లాండ్స్ 4.5 లక్షల నిధులతో మరియు ఐకెపి వివో బిల్డింగ్, పది లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపనలు చేయడం జరిగింది మరియు కిసాన్ సెల్ అధ్యక్షులు నకులూరి సోమందు గారి మనుమడు మనుమరాలు ఓణీల పంచకట్టు వేడుక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాలు గాంధీ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ ఓర్సు వీరభద్రం గారి అధ్యక్షతన జరిగినవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులు శ్రీ అంబటి వెంకటేశ్వరావు గారు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు చింతకాని ఎస్ఐ గారు వీరేందర్ గారు గారు కొప్పుల గోవిందరావు గారు కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ గారు కూరపాటి కిషోర్ గారు మండల అధికార ప్రతినిధి కన్యబోయిన గోపి గారు మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుకుళ్ళ సూరా రెడ్డి గారు ఆవుల నాగేశ్వరరావు గారు సర్పంచ్ వందనం లింగం రాంబాబు గారు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకాని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణగారు ఐకెపి సిసి అనురాధ గారు ఉపసర్పంచ్ వంగూరి రమేష్ కూరపాటి రాము పెనుగొండ వెంకన్న జక్కుల అంజమ్మ గోగుల శ్రీను కనపర్తి వెంకట్రావు గునీగంటి వీరస్వామి ఆకారపు వెంకటేశ్వర్లు రామ్మూర్తి చారి బత్తుల కొండలరావు తునికి పాటి పూర్ణచంద్రరావు బూరుగడ్డ త్రివేందర్ ఐకెపి సిబ్బంది గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం మరియు 8 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఎంపీ లాండ్స్ 4.5 లక్షల నిధులతో మరియు ఐకెపి వివో బిల్డింగ్ పది లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపనలు చేయడం జరిగింది మరియు కిసాన్ సెల్ అధ్యక్షులు నకులూరి సోమందు గారి మనుమడు మనుమరాలు ఓణీల పంచకట్టు వేడుక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాలు గాంధీ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ ఓర్సు వీరభద్రం అధ్యక్షతన జరిగినవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబటి వెంకటేశ్వరావు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చింతకాని ఎస్ఐ వీరేందర్,కొప్పుల గోవిందరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ, కూరపాటి కిషోర్, మండల అధికార ప్రతినిధి కన్యబోయిన గోపి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుకుళ్ళసూరా రెడ్డి,ఆవుల నాగేశ్వరరావు గారు సర్పంచ్ వందనం లింగం రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకాని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ,ఐకెపి సిసి అనురాధ, ఉపసర్పంచ్ వంగూరి రమేష్ కూరపాటి రాము పెనుగొండ వెంకన్న జక్కుల అంజమ్మ గోగుల శ్రీను కనపర్తి వెంకట్రావు గునీగంటి వీరస్వామి ఆకారపు వెంకటేశ్వర్లు రామ్మూర్తి చారి బత్తుల కొండలరావు తునికి పాటి పూర్ణచంద్రరావు బూరుగడ్డ త్రివేందర్ ఐకెపి సిబ్బంది గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ వేడుకల్లో సోదరభావం





- **కార్పొరేటర్ రఫీదా బేగం నివాసంలో తుమ్మల యుగంధర్ సందడి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ముస్లింల అత్యంత పవిత్ర పండుగ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో పండుగ వాతావరణం మిన్నంటింది. ఈ క్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ రఫీదా బేగం ముస్తఫా నివాసంలో జరిగిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్ కార్పొరేటర్ నివాసానికి విచ్చేసి, ముస్లిం సోదరులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆత్మీయ ఆతిథ్యం – సేమియా విందు రంజాన్ పర్వదినాన ఇంటికి వచ్చిన అతిథులను కార్పొరేటర్ రఫీదా బేగం ముస్తఫా దంపతులు సాదరంగా ఆహ్వానించారు. పండుగ స్పెషల్ 'షీర్ ఖుర్మా' (సేమియా)ను అతిథులకు స్వయంగా వడ్డించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని కొనియాడారు.ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన ఈ పెద్ద పండుగ రోజున మీ ఇంటికి రావడం, మీతో కలిసి పండుగ జరుపుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. అల్లా దీవెనలతో ప్రతి ఏటా ఈ పండుగను మీరు ఇలాగే ఘనంగా,ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,అని యుగంధర్ పేర్కొన్నారు.పారిశుద్ధ్య కార్మికుల పట్ల ఔదార్యం ఈ వేడుకల్లో కార్పొరేటర్ రఫీదా బేగం ముస్తఫా తన మానవత్వాన్ని చాటుకున్నారు. 57వ డివిజన్ పరిధిలో నిరంతరం సేవలందించే పారిశుద్ధ్య కార్మికులను పండుగ పూట తన నివాసానికి ఆహ్వానించారు. వారందరికీ సేమియా విందు ఏర్పాటు చేయడమే కాకుండా, పండుగ సంతోషాన్ని పంచుకోవడానికి రూ. 25,000 నగదును ఇవ్వడం జరిగింది. అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని, శ్రమించే చేతులు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.పాల్గొన్న ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ వెంట పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగగండ్ల దీపక్ చౌదరి,మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీష్, కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్,ఇతర ముఖ్య నాయకులు తమ నివాసానికి విచ్చేయడంపై రఫీదా బేగం ముస్తఫా హర్షం వ్యక్తం చేశారు.పార్టీ నాయకుల రాక తమ కుటుంబానికి , డివిజన్ కార్యకర్తలకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని, ఈ రంజాన్ తమకు మధుర జ్ఞాపకంగా నిలుస్తుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం డివిజన్ లో హిందూ–ముస్లింల ఐక్యతకు,కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఉన్న సమన్వయానికి నిదర్శనంగా నిలిచిందని అన్నారు.

## బాధితునికి ఆర్థిక చేయూత అందించిన సర్పంచ్ నిర్మలా కుమారి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గుంటుపల్లి గొపవరం గ్రామానికి చెందిన బండి నారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీదనుంచి క్రింద పడి తీవ్ర గాయాలు పాలైనాడు పార్టీ శ్రేణులు ద్వారా విషయం తెలుసుకున్న జమలాపురం గ్రామ సర్పంచ్ తుళూరి నిర్మలా కుమారి కోటేశ్వర రావు దంపతులు వెంటనే స్పందించి పదివేలరూపాయలు హార్దిక సహాయాన్ని భాదితుని భార్య అనురాధ కి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళల నాయకులు వాసిరెడ్డి శివకుమారి గూడూరు వేంకటేశ్వర రెడ్డి సీనియర్ తెలుగుదేశం నాయకులు జవ్వాజి భాస్కర రావు గంగారపు కృష్ణారావు శీలం నాగిరెడ్డి గురజాల సత్యనారాయణ భోజడ్ల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు దాత నిర్మలా కుమారి కోటేశ్వర రావు కు భాదితుని భార్య అనురాధ మరియ ఎర్రుపాలెం మండల తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కోటమైసమ్మ దేవాలయంలో రుద్రాభిషేక పూజలు





**కారేపల్లి,మార్చి 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి కోటమైసమ్మ దేవాలయంలో అమ్మవారి పవిత్ర బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీభ్రమరాంబ సమేత రామలింగేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకుడు కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో కొత్తగూడెంనకు చెందిన కృష్ణ యజుర్వేద పండితులు బ్రహ్మశ్రీ కొడమంచిలి పణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతకాల మండప పూజలు, అమ్మవారికి నవ కలశ స్థపనము, జల బిందెల అభిషేకము, మహిళల సామూహిక కుంకుమార్చన, వేద పారాయణ,మహా విద్యా పారాయణ,పవిత్రంగా హోమములు, శ్రీ మహాకాళి, మహాలక్ష్మి,మహా సరస్వతి, శ్రీ మహా త్రిపుర సుందరి బ్రహ్మవిద్య మంత్ర హోమం వంటి పూజలు జరిపారు. మణుగూరు కు చెందిన సామాజికవేత్త జక్కుల రామకోటేశ్వర రావు,సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల శంకర్రావు, జక్కుల వెంకటగిరి కృష్ణారావుల ఉత్తర అనగా బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమాలలో కోటమైసమ్మ ఆలయ,ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, కార్యనిర్వాహణాధికారి కె. వేణుగోపాలచార్యులు,దేవాదాయ శాఖ సిబ్బంది పగడాల మోహన్ కృష్ణ,పర్స సాయి,అన్న ప్రసాద కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ తాటిపల్లి సుబ్బారావు,ఏలుగురు మధు బాబు,సైఫా రాజశేఖర్,గందె సురేష్,చందా చక్రధర్,నూక ఆనందరావు,అర్వపల్లి రాధాకృష్ణ, భక్తులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నిరుపేదల ఆరోగ్యమే లక్ష్యం ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తిని నిజం చేస్తూ, ఖమ్మం నగరంలోని ప్రముఖ వైద్య సంస్థ సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సామాజిక బాధ్యతతో మరో ముందడుగు వేసింది. ఆర్థిక స్తోమత లేక ఎముకల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం ఏప్రిల్ 6వ తేదీన భారీ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తోంది. ప్రతి నెలా మొదటి సోమవారం ఈ సేవలు అందించడం ఈ ఆసుపత్రి ప్రత్యేకత.శిబిరం ముఖ్య ఉద్దేశ్యం ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల చిన్న వయసులోనే కీళ్ల నొప్పులు, ఎముకల బలహీనత వంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఖరీదైన పరీక్షలు చేయించుకోలేక వ్యాధులను ముదరబెట్టుకుంటున్నారు.అటువంటి వారికి నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించడమే ఈ శిబిరం ప్రధాన



ఉద్దేశ్యం. ఉచితంగా లభించే వైద్యసేవలు,పరీక్షలు ఈ శిబిరంలో ఆర్థోపెడిక్ (ఎముకల సంబంధిత) సమస్యల కోసం వచ్చే రోగులకు కింది సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడతాయి:నిపుణులైన డాక్టర్ల కన్సల్టేషన్: అనుభవజ్ఞులైన ఆర్థోపెడిక్ సర్జన్ల ద్వారా ఉచితంగా పరీక్షలు,సలహాలు. బోన్ మినరల్ డెన్సిటీ (BMD):ఎముకల పటిష్టతను కొలిచే ఈ ఖరీదైన పరీక్ష ఉచితంగా చేయబడుతుంది. ఎక్సరే (X-Ray):ఎముకల పగుళ్లు లేదా అరుగుదలను గుర్తించడానికి అవసరమైన ఎక్సరేలు.స్కానింగ్:అవసరమైన రోగులకు ప్రాథమిక స్కానింగ్ సదుపాయం. ఈ ఎస్ ఆర్ (ఏరీత్రూసితే సేడిమేంటేషన్ రేట్ ): శరీరంలో ఇన్ఫెక్షన్లు లేదా వాపులను గుర్తించే రక్త పరీక్ష. యూరిక్ యాసిడ్ పరీక్ష: కీళ్ల నొప్పులు, గౌట్ (Gout) వంటి సమస్యలను గుర్తించడానికి చేసే పరీక్ష. వినియోగించుకోవాల్సిన వారు కింది సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి:తీవ్రమైన మోకాళ్ల నొప్పులు మరియు కీళ్ల నొప్పులు. నడుము నొప్పి, మెడ నొప్పి మరియు వెన్నెముక సమస్యలు. ఎముకల బలహీనత (Osteoporosis). పాత గాయాల వల్ల వచ్చే నొప్పులు.నడవడానికి ఇబ్బంది పడుతున్న వృద్ధులు.మేనేజింగ్ డైరెక్టర్ విజ్ఞప్తి సాయిరాం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ మా ఆసుపత్రి కేవలం లాభాపేక్షతో కాకుండా, ప్రజల సేవకే అంకితమైంది. పల్లెల్లో,నగరాల్లో ఉండే సామాన్య ప్రజలు ఈ ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వైద్యం అందుబాటులో లేక ఏ ఒక్కరూ బాధపడకూడదన్నదే మా సంకల్పం" అని కోరారు. ఈ శిబిరం ఏప్రిల్ 6న ఉదయం నుండి అందుబాటులో ఉంటుంది. రోగుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా పేరు నమోదు చేసుకోగలరు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన తుంబూరి దయాకర్ రెడ్డి...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎదులాపురం మున్సిపాలిటీలోని నాలుగవ డివిజన్ మైనార్టీ నాయకులు ఆహ్వానం మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను అలింగనం చేసుకుని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రంజాన్ సూచికగా స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కౌన్సిలర్ బోయిన కుమారి, సంగయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు అజ్మీర అశోక్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు బోయిన సాయి యాదవ్, ఆరెంపుల బ్రహ్మయ్య, గున్నాల శ్రీనివాస్, మహంకాళి కృష్ణ, శివ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## చారిత్ర ఆనవాళ్లు కాపాడుకోవాలి

- **కొత్త తెలంగాణా చారిత్రక బృందం పరిశోధన**



**నేలకొండపల్లి, మార్చి 21 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండలం లో అతి పురాతన చరిత్ర కు ఆనవాళ్ళు ఉన్నాయి. కొన్ని లక్షల, వేల నాటి ఆనవాళ్లు ప్రపంచం దృష్టి కీ తీసుకెళ్లాలి, ఇందులో భాగం గా పైనంపల్లి లో చెరువుమాదారం వెళ్లే రహదారి లో ఉన్న కొండ పై వేల నాటి రాతి కట్టడాలు ఇప్పటికీ ఉన్నాయి, అటువంటి కట్టడాలు ను మనం కాపాడుకోవాలి దానితో పాటు బావి తరాలు కు ఈ కట్టడం ముఖ్య ఉద్దేశం, చారిత్రక అంశాలు తీయజేయాలి. అక్కడ ఆదిమమానువుని ఉనికి ని తెలిపే ఆనవాళ్లు కూడ ఉన్నాయి రాతి పనిముట్లు కోసం తవ్విన గుంటలు, నీటి నిల్వ గుంటలు కూడా ఉన్నాయి. కొత్త తెలంగాణా చారిత్రక బృందం రాష్ట్ర కన్వీనర్ కట్టా శ్రీనివాస్, సభ్యులు పసుమర్తి శ్రీనివాస్ స్వయంగా సందర్శించి వీటి విషయం లొ మరింత పరిశోధన చేయాల్సి ఉంది. అని మీడియా కు ఒక ప్రకటన లో తెలియజేసారు.

## రంజాన్ పండుగతో ప్రేమతో వడ్డించిన 'తీపి' విందు



**చింతకాని మార్చి 21ప్రజా జ్యోతి** రంజాన్ పండుగ వేళ మమ్మల్ని మీ ఇంటికి ఆహ్వానించి, ముకుమ్మడిగా విందునిచ్చినందుకు మైనారిటీ సోదరులందరికి ధన్యవాదాలు. మీరు తినిపించిన సేమ్యా పాయసంలో పండగ తీపి కంటే మీ అందరి ప్రేమే ఎక్కువగా కనిపించింది. మతాలు వేరైనా, మనం పంచుకునే ఈ ప్రేమానురాగాలు ఎప్పటికీ ఇలాగే ఉండాలని ఆశిస్తున్నాము. అద్భుతమైన ఆతిథ్యాన్ని అందించిన మీ కుటుంబాలు అన్ని వేళల సుఖ, సంతోషాలతో సమృద్ధిగా ఉండాలని కోరుకుంటూ మీ మొత్తానికి మా తరపున మరొక్కసారి ధన్యవాదములు.

## ఖరీద్ భాయ్ నివాసంకి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ గజలక్ష్మి వెంకన్న

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని 28వ డివిజన్ కార్పొరేటర్ గజలక్ష్మి వెంకన్న ముస్లిం సోదరులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె ఖరీద్ భాయ్ నివాసానికి స్వయంగా వెళ్లి,పండుగ శుభాకాంక్షలు అందజేశారు.స్నేహపూర్వక కలయిక: రంజాన్ పర్వదినం సందర్భంగా ఖరీద్ భాయ్ ఇంటికి వెళ్లిన కార్పొరేటర్ గజలక్ష్మి వెంకన్నకి కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు. రంజాన్ వేడుకల్లో ఆమె పాల్గొని,అందరితో కలిసి పండుగ సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,రంజాన్ పండుగ క్రమశిక్షణకు,దాతృత్వానికి,మత సామరస్యానికి ప్రతీక అని కొనియాడారు.సోదరభావం:కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి అందమని ఆమె పేర్కొన్నారు.అభివృద్ధి బాట: 28వ డివిజన్ అభివృద్ధిలో ముస్లిం సోదరుల సహకారం మరువలేనిదని,భవిష్యత్తులో కూడా



ఇదే సోదరభావం కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు.విందులో పాల్గొన్న కార్పొరేటర్: ఖరీద్ భాయ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొని, పండుగ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.కృతజ్ఞతలు: తన నివాసానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపినందుకు ఖరీద్ భాయ్ కార్పొరేటర్ గజలక్ష్మి వెంకన్న గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కమిటీ నియామకం పట్ల కృతజ్ఞతలు

- **మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీని ప్రకటించినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కీలకమైన జిల్లా కాంగ్రెస్ కమిటీని విస్తరించినందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అనాదికాలం నుండి పార్టీలో కష్టపడుతున్న అన్ని కుల,మత,వర్గాల వారీగా,ఎన్నికల వాగ్దానం బి సి డిక్లరేషన్ మేరకు ,సామాజిక,రాజకీయ నియమాలను పాటిస్తూ జాబితా తయారు చేయడమైనదని ఆ న్నారు. ఈ సందర్భంలో జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుండి మరికొందరు ఆశావాహులు,కాంగ్రెస్ పార్టీ కొరకు మొదటి నుంచి పనిచేసినవారు ఉన్నారని ముఖ్యంగా యువకులు,మహిళలను మరొక జాబితాగా తీసుకోవాలని టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు, వారి సూచన మేరకు కొద్ది రోజులలో ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం



రెడ్డి,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి ల సలహా సూచనల మేరకు రెండవ జాబిత్ తయారు చేసి టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పంపుతామని,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. అదే విధంగా ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మట్టా రాగమయి లకు కృతజ్ఞతలుతెలిపారు,ముందు ముందు వారి సహాయ,సహకారం ఇలాగే ఉండాలని ఆకాక్షించారు.